నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు
పల్నాడు
బుధవారం 03 డిసెంబర్ 2025 - పేజీలు 8








# పల్నాడులో పాత పగలు రేగుతున్నాయా...?

పిడుగురాళ్ల మేజర్ న్యూస్: ఆరు దశాబ్దాల వైరం తరాలు మారినా.. పట్టువేడని కుటుంబాలు రక్తం వేరులై పారినా.. బాంబుల మోతలు మోగినా.. మైదము తిప్పని పలనాటి పౌరుషాలు మళ్లీ రాజు కుంటున్నాయా అని రాజకీయ విశ్లేషకులు, పండితులు చర్చలు జరుపుతున్నారు. కాసు బ్రహ్మానంద రెడ్డి తరం నుంచి జూలకంటి వర్గం ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటూ పల్నాటి రాజకీయాలలో చక్రం తిప్పిన వైనం ఇక్కడి ప్రజలకు సుపరిచితమే.

1957లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నంద్యాల ఆంజనేయరెడ్డి పోటీ చేయటం జరిగింది. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా గుజ్జుల ఎలమందారెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికలలో కాసు వర్గం సహాయ నిరాకరణ చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి ఆంజనేయులు రెడ్డి ఓటమి చెందటం జరిగిందని అప్పట్లో ప్రచారం జరిగింది. ఎంతో కొంత వాస్తవం ఉందని విశ్లేషకులు వివరించారు. 1980 గుంటూరు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలలో అప్పటి ముఖ్యమంత్రి భవనం వెంకటరామిరెడ్డి సమీప బంధువైన నంద్యాల ఆంజనేయులు రెడ్డి అధికార పార్టీ అభ్యర్థిగా

5 లో

## రాష్ట్రంలో కూటమి రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది

- రాష్ట్రంలో కూటమి రేట్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది
- వైఎస్ఆర్సిపి అధికారంలోకొస్తే అందరి లెక్కలు తేలుస్తాం: మాజీ మంత్రి విడదల రజని
- బహిరంగ చర్చకు నేను సిద్ధం బహిరంగ చర్చకు సిద్ధమేనా బ్రమ్మారెడ్డి: మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి
- కొడుకు పెళ్లి కి 10 కోట్లు ఖర్చు పెట్టి ఎలా చేశావు?
- వైఎస్ఆర్సీపీ పార్టీ నేతలపై నిరాధార ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

2లో..

## అకడమిక్ ఇనస్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్ పాఠశాలల యందు అకడమిక్ ఇనస్ట్రక్టర్లను

వివరాలు 2లో...

## మంత్రి నారా లోకేష్ సూచనలతో 'నైపుణ్యం' పోర్టల్ రూపకల్పన




- యువత, నిరుద్యోగులకు సర్టిఫికెట్ కోర్సు
- 34రంగాలకు సంబంధించి పరిశ్రమలకు తగ్గట్టుగా శిక్షణ
- మంగళగిరి మోడల్ లైబ్రరీలో నమోదు

మంగళగిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు 'నైపుణ్యం' పోర్టల్ కార్యరూపం దాలుస్తోంది. ఈ నైపుణ్యం పోర్టల్ ద్వారా యువతీయువకులు, నిరుద్యోగులకు, ఐటీఐ చదవని వారికి వివిధరంగాల్లో సర్టిఫికెట్ తో కూడిన శిక్షణ

వివరాలు 2లో...

## పట్టణంలో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

ఆటో తనిఖీలు.. కేసులు నమోదు



తెనాలి, మేజర్ న్యూస్ : పట్టణంలో రోడ్ల వెంట ఆక్రమణల తొలగింపు కొనసాగుతోంది. పట్టణంలో ఆక్రమణల తొలగింపుకు పోలీసులు చర్యలు తీసుకోవడంపై పట్టణంలో సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. త్రీ టౌన్ సీఐ శ్రీకారం చుట్టిన ఆక్రమణల తొలగింపు వన్ టౌన్, టూ టౌన్ సీఐలు ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించారు. త్రీ టౌన్ పరిధిలో చెంచుపేటలోని ఫ్లై ఓవర్ కి ఇరువైపులా టింబర్ డిపో నిర్వాహకులు రోడ్లపై వేసిన దుంగలను మంగళవారం తొలగించారు. మున్సిపల్ టౌన్ ప్లాన్ విభాగపు అధికారులతో కలిసి సీఐ

2 లో

## నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయండి

-ఏఐసిటిఈ చైర్మన్ ప్రొఫెసర్ టిజి సీతారాం



మంగళగిరి, మేజర్ న్యూస్: విశ్వవిద్యాలయాలు, పరిశోధనా రంగ విద్యా సంస్థల్లోని విద్యార్థులు, అధ్యాపకులు నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఈ) చైర్మన్ ఆచార్య టీ జీ సీతారాం పిలుపునిచ్చారు. ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ 2025 ప్రాంతీయ సమ్మేళనాన్ని ఆయన దృశ్యమాధ్యమ పద్ధతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆన్ లైన్ పద్ధతిలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యా సంస్థల్లో శాస్త్ర సాంకేతిక రంగ పురోభివృద్ధికి కృషి చేయాలని డాక్టర్ సీతారాం సూచించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర ఉన్నత విద్యాశాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ ఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, నూతన అంకుర సంస్థల ఆవిర్భావం ఎంతో అవసరం అన్నారు. వేదికపై ఆసీనులైన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గ్రూప్ సీఈవో మరియు ఐఏఎస్ అధికారిణి పి ధాత్రీ రెడ్డి, ఎన్ ఆర్ డి సి సీనియర్ రీజినల్ మేనేజర్ డాక్టర్ బిజయ్ కుమార్ సాహూ, అమరావతి లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి డాక్టర్ కృష్ణన్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సతీష్ కుమార్ లు ప్రసంగించారు. ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఇన్నో ట్రైబ్ పేరిట రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రాంతీయ సమ్మేళనాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో వివిధ ప్రాంతాల నుంచి హాజరైన 18 అంకుర సంస్థలు, 42 యుక్తి ఇన్నోవేషన్ స్టాల్స్ తమ తమ పరిశోధనలకు

5 లో

# రాష్ట్రంలో కూటమి రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుంది

మొదటి పేజీ తరువాయి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందనీ మాజీ మంత్రి విడదల రజని అన్నారు. నరసరావుపేటలో పార్టీ కార్యాలయం లో వైసీపీ నేతలు విడదల రజిని, కాసు మహేష్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. వైసీపీ నేతలపై లేనిపోని గాలి పోగేసుకుని కేసులు పెట్టడమే రెడ్ బుక్ రాజ్యాంగం మని అన్నారు. వెల్దుర్తి జంట హత్యల కేసులో పిన్నెల్లికి సంభంధం లేదు అని గుండ్లపాడు గ్రామ టీడీపీలో ఆధిపత్య పోరే జంట హత్యలు జరిగాయని అన్నారు. ఇప్పుడు మమ్మల్ని వేధించిన వారిపై మా పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని అన్నారు. కాసు కుటుంబం ఎలాంటిదో పల్నాడు ప్రజలందరికీ తెలుసు. జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత అందరి సంగతి తెలుస్తాం మని హెచ్చరించారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ నిన్న నాపైన మాచర్ల ఎమ్మెల్యే జులకంటి బ్రమ్మారెడ్డి ఏవేవో విమర్శలు చేశారు. నరసరావుపేటలో రెడ్డి ఎయిడెడ్ కాలేజీ స్థలాన్ని మా కుటుంబీకులు 60 ఏళ్ల క్రితం కొన్నారని ఆ కాలేజీలో అన్ని అనుమతులతోటి మేము కన్వెన్షన్ హాల్ కట్టి వ్యాపారం చేస్తున్నాం మని అన్నారు. చదువు సంస్కారం లేకుండా బ్రమ్మారెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం మన్నారు. నరసరావుపేట కాసు కన్వెన్షన్ సెంటర్ పై బహిరంగ చర్చకు నేను సిద్ధం బహిరంగ చర్చకు నువ్ సిద్ధమేనా బ్రమ్మారెడ్డి అని ఛాలెంజ్ చేశారు. మా ప్రభుత్వ హయాంలో పల్నాడులో అభివృద్ధి పనులు జరిగాయి. నీతిగా ఉంటాననే నువ్ గుంటూరు లోనీ కొడుకు పెళ్లి కి 10 కోట్లు ఖర్చు పెట్టి ఎలా చేశావు అని హెచ్చరించారు. మా కుటుంబ చరిత్ర గురించి టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుని అడిగి తెలుసుకోండి అన్నారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కాసు, పిన్నెల్లి లపై బ్రమ్మారెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా కండిస్తున్నామన్నారు. వెల్దుర్తి జంట హత్యలు జరిగిన గంటలోపే స్వయంగా అప్పటి జిల్లా ఎస్పి స్పాట్ కి వెళ్లి ఆధిపత్య పోరే హత్యలకు కారణం అని మీడియా ముఖంగా చెప్పారు. పిన్నెల్లి బ్రదర్స్ ని విగ్రహాల దొంగలు అనడం పూర్తిగా హాస్యాస్ప దంగా ఉందని వైఎస్ఆర్సీపీ పార్టీ నేతలపై నిరాధార ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదనీ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిపై ఇప్పటి వరకు ఒక్క కేసు అయినా నిరూపితం అయిందా అని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'స్క్రబ్ టైఫస్' జ్వరాలతో ఆందోళన చెందక్కర్లేదు?

**-చిన్న నల్ల మచ్చ శరీరంపై గుర్తిస్తే వైద్యులను వెంటనే సంప్రదించాలి!**
**-వర్షాకాలంలో చిగ్గర్ మైట్ (కీటకం) ప్రభావం ఎక్కువ!**
**- అధికారులతో సమీక్షించిన మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్**





**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** స్క్రబ్ టైఫస్ జ్వరాలవల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సాధారణ జ్వరాల్లో ఇదొకటిని పేర్కొన్నారు. జ్వరం వచ్చి మూడురోజుల వరకు తగ్గకుంటే రక్త పరీక్షల ద్వారా జరిగే మలేరియా, డెంగీ లాంటి జ్వరాల మాదిరిగానే స్క్రబ్-టైపస్ ను కూడా గుర్తిస్తారని తెలిపారు. అలాగే. చిన్న నల్ల మచ్చ (దద్దురు మాదిరిగా) శరీరంపై కనిపించి, జ్వరం వచ్చినట్లయితే స్క్రబ్ టైపస్ గా అనుమానించవచ్చునని తెలిపారు కొన్ని కేసుల్లో నల్ల మచ్చ కనిపించకపోవచ్చునని చెప్పారు. జ్వరాలకు గురైన వారి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షించినప్పుడు. కొన్ని స్క్రబ్ టైఫస్ కేసులు వస్తున్నాయని చెప్పారు మరణాలు ఇంతవరకు నమోదుకాలేదని పేర్కొన్నారు. స్క్రబ్-టైపస్ జ్వరాల కేసుల నమోదు, తీసుకోవల్సిన చర్యలపై మంత్రి శ్రీ సత్యకుమార్ వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పరిస్థితులపై అధికారులు మంత్రి సత్యక్కుమార్కు వివరించారు. ఈ జ్వరాలకు ఉపయోగించే మందులు ఉప ఆరోగ్య కేంద్రాల్లో (హెల్త్ అండ్ వెల్నెస్) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జ్వరాల లక్షణాలు, చికిత్స, అనుసరించాల్సిన ఇతర పద్ధతులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు పంపినట్లు కార్యదర్శి మంత్రికి వివరించారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఓ పత్రికా ప్రకటన జారీచేసింది.

**కీటక కుట్టిన చోట**

కీటకం కుట్టినచోట నల్లటి మచ్చ లేదా దద్దుర్లు ఉంటే జ్వరం, తలనొప్పితోపాటు శరీరంపై కీటకం కుట్టిన చోట మాత్రమే నల్ల మచ్చ ఏర్పడుతుంది. వీటితోపాటు కండరాల నొప్పులు ఉంటే స్క్రబ్-టైపస్ కింద అనుమానించాలి. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కలిగిన చిగ్గర్ మైటు అనే కీటకం మనుషులను కుడుతుంది. ఈ క్రమంలో దానిలో ఉండే లాలాజలం (ఓరియెంటియా తుత్సుగముషి అనే బ్యాక్టీరియా) రక్తంలోనికి ప్రవేశించి ఇన్ఫెక్షన్కు కారణమవుతుంది. ముఖ్యంగా ఎలుకలు సంచరించే ప్రదేశాల్లో ప్రభావితమయ్యే కీటకాలు మనుషులను కుట్టడంవల్ల స్క్రబ్ టైఫస్ వస్తుంది. దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కనే నివసించే వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

# పల్నాడులో పాత పగలు రేగుతున్నాయా..?

మొదటి పేజీ తరువాయి



పోటీ చేస్తే తిరుగుబాటు అభ్యర్థిగా సింగం బసవ పున్నయ్య ను కాసు వర్గం నిలబెట్టి గెలిపించటం జరిగింది. 1983 ఎన్నికలలో జూలకంటి నాగిరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా.. గురజాల నుండి పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాసు వెంకటకృష్ణారెడ్డి పోటీ చేయగా.. ఇరు వర్గాల మధ్య పోరు నడిచింది. మాజీ ముఖ్యమంత్రి భవనం వెంకటరామిరెడ్డి మేనకోడలు భర్త అయిన జూలకంటి నాగిరెడ్డి విజయ బావుటా ఎగరవేశారు. 1985 పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి పోటీ చేయగా ప్రత్యర్థి గా తెలుగుదేశం పార్టీ తరఫున కాటూరు నారాయణస్వామి పోటీ చేయటం జరిగింది. ఆ పోటీలలో మాజీ ముఖ్యమంత్రి భవనం వర్గం విజయం కోసం కృషి చేయడం జరిగింది. దీనితో కాసు బ్రహ్మానంద రెడ్డి తొలిసారిగా ఓటమి చెందడం జరిగింది.

❍ ఈ రెండు కుటుంబాల, వర్గాల మధ్య వర్గపోరు మూడో తరంలో కూడా కొనసాగుతుందని అభిప్రాయం. 2019 ఎన్నికలలో గురజాల నుండి కాసు మహేష్ రెడ్డి విజయం సాధించారు. అనంతరం 2024 ఎన్నికలలో గురజాల నుండి ఓటమి చెందారు. ఇటీవల జరిగిన 2024 ఎన్నికలలో జూలకంటి వర్గానికి చెందిన బ్రహ్మారెడ్డి మాచర్ల నుండి గెలుపొందడం జరిగింది. దీనితో పల్నాడు లో జూలకంటి వర్గం మళ్లీ అధికారంలోకి రావడం, కాసు కుటుంబానికి కంటగింపుగా మారినట్లు కనిపిస్తుంది. గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి %ా% మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి వర్గాల మధ్య గురజాల మాచర్ల నియోజకవర్గాలలో ఆధిపత్య పోరు కొనసాగుతోంది. ఆర్థికంగా బలమైన కాసు పిన్నెల్లి కుటుంబాలను ఎదుర్కోవటంలో ప్రజాబలం ఉన్న జూలకంటి బ్రహ్మారెడ్డి వర్గాల మధ్య ప్యాక్షన్ రాజకీయాలు కొనసాగుతున్నాయి. అందుకు ఉదాహరణ ఇటీవల మాచర్ల నియోజకవర్గం లోని జంట హత్యల కేసు ఒక ఉదాహరణ మాత్రమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ రెండు వర్గాల మధ్య పోరు భీకరంగా ఉంటుందని అనటంలో సందేహం లేదు.

## అకడమిక్ ఇనస్ట్రక్టర్ల నియామకానికి
# దరఖాస్తులు ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

నియమించుటకు ఉత్తర్వులు జారీచేసియున్నారు. అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల (స్కూల్ అసిస్టెంట్) నెలకు రూ.12,500, అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల (యస్.జి.టి.,)లకు నెలకు రూ.10,000, చొప్పున గౌరవ వేతనం ఇవ్వబడును. గుంటూరు జిల్లా నందు 54 స్కూల్ అసిస్టెంట్లు, 03 సెకండరీ గ్రేడ్ టీచర్లుకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకం కు అర్హత గల అభ్యర్థులు deoblogspot.com వెబ్సైట్ నందు పొందుపర్చిన దరఖాస్తును పూర్తి చేసి వారికి సంబంధించిన మండల విద్యాశాఖాధికారులకు 05-12-2025లోపు సమర్పించవలసినదిగా గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి.రేణుక తెలియజేశారు. ఖాళీల వివరాలు సదరు వెబ్ సైట్ నందు ఉంచడం జరిగింది. యం.పి.పి.యస్., పెనుమాక (ఉర్దూ) 02 పోస్టుల మినహా మిగిలిన పోస్టులకు దరఖాస్తు చేసుకోనవచ్చునని తెలియజేయడమైనది.

## పట్టణంలో కొనసాగుతున్న
# ఆక్రమణల తొలగింపు

మొదటి పేజీ తరువాయి

సాంబశివరావు ఆధ్వర్యంలో సిబ్బంది పాల్గొన్నారు. జేసీబీ సహాయంతో వాటిని తొలగించి టింబర్ డిపో నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వన్ టౌన్, టూ టౌన్ సీఐలు పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పలు ప్రధాన కూడళ్లలో ఆటోలు తనిఖీలు చేశారు. ఆటోలలో ఉన్న స్పీకర్లను తొలగించారు. ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. స్పీకర్ల వల్ల శబ్దకాలుష్యం కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. డ్రైవర్లు యునిఫామ్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలను కేసులు నమోదు చేశారు. టూ టౌన్ సీఐ రాములు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పోలీసులు ఆక్రమణలపై పరిశీలన చేపట్టారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నుండి రజకచెరువు వరకు రోడ్డుకిరువైపులా రోడ్డు వెంబడి ఆక్రమణల తొలగింపుకు సంబంధిత దుకాణ యజమానులకు గడువు విధించారు. స్వచ్ఛందంగా తొలగించాలని లేదంటే జేసీబీ సహాయంతో తామే తొలగిస్తామని హెచ్చరించారు. వన్ టౌన్ పరిధిలోనూ సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మంగళవారం బోసురోడ్డు, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఆక్రమణలపై పోలీసులు దృష్టి సారించారు. ఆక్రమణలు తొలగించాలని వ్యాపారస్తులను హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారులు, డీఎస్పీ జనార్ధనరావు సూచనల మేరకు పట్టణంలో ఆక్రమణలపై దృష్టి సారించినట్లు సీలు తెలిపారు. ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టిన త్రీ టౌన్ సాంబశివరావును పలువురు ప్రశంసిస్తున్నారు. ఇదే ఒరవడి కొనసాగించి పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పురప్రజలు కోరుతున్నారు.

## మంత్రి నారా లోకేష్ సూచనలతో
# 'నైపుణ్యం' పోర్టల్ రూపకల్పన

మొదటి పేజీ తరువాయి

అందిస్తారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంగళగిరి, పరిసర ప్రాంత యువతీయువకులు, నిరుద్యోగులకు చక్కటి సదవకాశం కల్పించారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా యువత, నిరుద్యోగులకు 34 రంగాలకు సంబంధించి సర్టిఫికెట్ తో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించారు. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు, నైపుణ్యం శిక్షణ అందిస్తారు. ఈ శిక్షణ... ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్, వుడ్ వర్క్ టెక్నీషియన్స్, అసిస్టెంట్ టెక్నీషియన్స్ ఏసీ, షీట్ మెటల్ వర్కర్, ఆర్క్ వెల్డింగ్, ఎలక్ట్రికల్ వెహికిల్ అసెంబ్లీ, ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ ఫాబ్రికేషన్,ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్, సీఎన్ సీ టర్నింగ్ ఆపరేటర్, జనరల్ ప్లంబర్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, డేటా ఎంట్రీ ఆపరేటర్, కన్స్ట్రక్షన్ పెయింటర్ మరియు డెకరేటర్, డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ హెల్పర్, డోమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెంట్, ఇన్ స్ట్రుమెంట్ మెకానిక్ టెక్నీషియన్ తదితర 34 రంగాలకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలతోపాటు, కోర్స్ సర్టిఫికెట్ కూడా అందజేయనున్నారు. మంగళగిరి, పరిసర ప్రాంత యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధం చేసేలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నైపుణ్యం పోర్టల్ ను తీసుకురానుంది. దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా పెట్టుకున్నారు. మరిన్ని వివరాలకు, నమోదు కోసం మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి మెట్ల మార్గంలో శివాలయం పక్కన నూతనంగా ప్రారంభించిన మోడల్ లైబ్రరీ లో సంప్రదించాలని నిర్వాహకులు కోరుతున్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా అందించే శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి మరిన్ని వివరాల కోసం సెల్ నం: 95333 34545, 89190 23266లలో సంప్రదించవచ్చు.

# జేకే ఆర్ ఆధ్వర్యంలో 157 రోజుకు రిలే నిరసన దీక్ష

**– ఎకరానికి కోటి రూపాయలు1250 గజాలు భూమి ఇవ్వాలని డిమాండ్ – రైతు కూలీలకు ప్రతి నెల రూ.10 వేలు ఆర్థిక సహాయం చేయాలి**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** రాజధాని రైతుల కోసం రిలే నిరసన దీక్ష కార్యక్రమాన్ని గత 157 రోజుల నుంచి నిడుముక్కల గ్రామం తాటికొండ మండలం గుంటూరు జిల్లా నందు ఆయన రిల్లే నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుల గురించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సెకండ్ ల్యాండింగ్ పూలింగ్ కింద నష్టపోయిన రియల్ ఎస్టేట్ ప్రమోటర్స్ కు నష్ట పరిహారం చెల్లించాలని, రైతులకు ఒక ఎకరానికి రూ. ఒక కోటి లేదా గవర్నమెంట్ వాల్యూషన్ ప్రకారం నాలుగు శాతం, 1250 గజాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో కూడా ప్రభుత్వం ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రజలకు అనేక పథకాలు చెప్పి రైతులను కూడా మోసం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పైబడిన కూడా రాజధాని రైతులకు ఎక్కడ న్యాయం జరగలేదని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క రాజధాని రైతుకు ప్రభుత్వం వెంటనే స్పందించి తగ్గిన నష్టపరిహారం చెల్లించే వరకు ఈ రిలే నిరసన దీక్ష ఆగదని ఆయన తెలిపారు. ఆ పార్టీ వచ్చినప్పుడు ఈ పార్టీ వచ్చినప్పుడు అనేక రకాలుగా రాష్ట్ర ప్రజలను, రైతులను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అన్ని పార్టీలకు మద్దతుగా ఈ రిలే నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో కూడా టిడిపి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేలుకొని రాజధాని రైతులకు తగ్గిన న్యాయం చేయాలని ఏ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు. జనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని గత 157 రోజుల నుంచి ఈ రిల్లే నిరసన దీక్షలో రైతులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజధాని ప్రాంతం ఎక్కడ ఉంది దానిని ఎక్కడ తెలపాలి కూడా తెలియని పక్షంలో ఆయన పరిపాలన సాగించారని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కావస్తున్నా రైతులకి కూడా ఎక్కడ కూడా న్యాయం జరగలేదని అన్నారు ఆ పార్టీ వచ్చినప్పుడు ఒకసారి ఈ పార్టీ వచ్చినప్పుడు ఇంకోసారి అనేక రకాలుగా ప్రజలకు మాటలు చెప్పి అధికారంలోకి రాగానే వాళ్ల గురించి మర్చి పోతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు తగిన న్యాయం చేసే వరకు నా రిల్లే నిరసన దీక్ష కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు ఆయనకు మద్దతు తెలిపారు.

## సిపిఐ జిల్లా సిపిఐ కార్యవర్గం, సమితి సమావేశం జయప్రదం చేయండి

**– మునగోటి శ్రీనివాసరావు**



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** సిపిఐ ఈనెల 4 వ తేదీ దాచేపల్లి నారాయణపురం మందపాటి నాగిరెడ్డి కమ్యూనిటీ హాల్లో ఉదయం 10 గంటలకు జిల్లా సిపిఐ కార్యవర్గం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా సమితి సమావేశం పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు జరుగుతుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య,జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్,సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్,కాసా రాంబాబు తదితరులు హాజరవుతారని అన్నారు.పెదకూరపాడు నియోజవర్గ సిపిఐ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు హాజరై సమావేశం జయప్రదం చేయాలని కోరారు.



## నిరసన తెలియజేసిన వ్యవసాయ కార్మిక సంఘం

దుగ్గిరాల, మేజర్ న్యూస్: దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో మంగళవారం కామ్రేడ్ పెంచలయ్యను గంజాయి మాఫియా గుండాలు హత్య చేయడాన్ని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నెల్లూరు జిల్లా కల్లూరు గ్రామంలో పెంచలయ్యను. హత్య చేయడాన్ని ఖండిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ కళల ద్వారా యువతను మేలుకొలుపుతూ గంజాయిని నివారించాలని ప్రచారం చేస్తున్న ఒక కళాకారుని హత్య చేయడానికి ఖండించారు .పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ,తగు నష్టపరిహారం అందించాలని ,పిల్లల చదువులు పై శ్రద్ధ తీసుకుని భార్యకు ఉద్యోగం అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ.కార్యక్రమంలో కె. జోజి,,యం .కోటేశ్వరావు ,కె శ్రీనివాసరావు, కె ప్రకాష్ ,టి శ్రీనివాసరావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..



## విజ్ఞాన్ నిరుల అధ్యాపకునికి డాక్టరేట్

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు పెదపలకలూరు విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాల లోని ఐ టీ విభాగం లో సహాయకాచార్యుడు గా విధులు నిర్వహిస్తున్న కాలువ జగదీష్ కి ఇండోర్ లోని డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజీవ్ జి విశ్వ కర్మ పరిశోధనా పర్యవేక్షణ లో "ఎఫిసియెంట్ ఫీచర్ సెలక్షన్ మెథడ్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆన్లైన్ బిగ్ డేటా ఎనాలిసిస్ యూసింగ్ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్" అనే అంశం పై కె. జగదీష్ సమర్పించిన పరిశోధన గ్రంథానికి గాను డాక్టరేట్ లభించినట్టు ఆమె తెలిపారు. ఈ సంధర్భం గా డాక్టర్ కె. జగదీష్ కి విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షులు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు , మరియు ఐ టీ విభాగాధిపతి డాక్టర్ కె. వి. ఎస్. ఎస్. రామకృష్ణ, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



## ప్రైమరీ స్కూల్లో నిపుణ్ భారత్ కార్యక్రమం

పెదకూరపాడు మేజర్ న్యూస్ : జాతీయస్థాయిలో విద్యాశాఖలో నిర్వహిస్తున్న నిపుణ్ భారత్ కార్యక్రమం మూడు నుంచి తొమ్మిది సంవత్సర విద్యార్థిని, విద్యార్థులకు జి ఎం ఈఓ సత్యనారాయణ ప్రైమరీ పాఠశాలలోని ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టూడెంట్ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించారు. ఎన్యుమునేటరుగా క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ శివ, డిఐడిటి కళాశాల స్టూడెంట్ దీపిక,లీల పాల్గొన్నారు.

## నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని పెదపాలెం జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాల లకు రెండు ఉపాధ్యాయ పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు మండల విద్యా వనరుల అధికారి కాజా శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలకు బయోలాజికల్ సైన్స్ 1 ,మండల పరిషత్ పాఠశాలలో తెలుగు పోస్ట్ ఉన్నట్లు తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ ఉపాధ్యాయులు తమ పూర్తి చేసిన దరఖాస్తును దుగ్గిరాల ఎంఈఓ కార్యాలయముకు ఈనెల 5వ తేదీ లోపు సమర్పించుకోవాలన్నారు .స్థానికులుగా ఉన్న నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ,ఎంపికైన ఎస్జీటీ పోస్టుకు పదివేల రూపాయలు ,స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ కు 12,500 వేతనం ఇవ్వడం జరుగుతుందని ,అదనపు సమాచారం కొరకు ఎంఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని ఎంఈఓ కే శ్రీనివాసరావు తెలిపారు.

## ఉన్నది ఒకటే కుళాయి కనెక్షన్

**–రికార్డుల్లో రెండు కుళాయి కనెక్షన్ లుగా నమోదు**
**– పైగా రెండు కుళాయి కనెక్షన్లకు పన్ను చెల్లించాలంటున్నారు.**
**–సమస్య పరిష్కరించాలని కమిషనర్ అలీం బాషాకు వినతి**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** తన నివాస గృహానికి సంబంధించిన తాగునీటి కుళాయి కనెక్షన్ సమస్యను పరిష్కరించాలని నగరంలోని కొత్తపేటకు చెందిన ఎండీ సలీమ్ మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా కు వినతిపత్రం అందజేశారు. నగరంలోని కొత్తపేటలో ఉన్న తన నివాస గృహానికి వాస్తవానికి ఒకే ఒక్క తాగునీటి కుళాయి కనెక్షన్ (అసెస్ మెంట్ నెంబరు: 1023000642) ఉందని, కానీ నగరపాలక సంస్థ రికార్డుల్లో తనకు రెండు తాగునీటి కుళాయి కనెక్షన్లు ఉన్నట్లు తప్పుగా నమోదు చేశారని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ సమస్య ఉండటంతో తాగునీటి కుళాయి పన్ను కూడా చెల్లించుకోవడం లేదని తెలిపారు. అదనంగా నమోదైన కుళాయి కనెక్షన్ రద్దు చేసి వాస్తవంగా ఉన్న తాగునీటి కుళాయి కనెక్షన్‌కు సంబంధించి బిల్లు చెల్లిస్తామని చెబుతుంటే సచివాలయ అధికారులు మాత్రం రెండు కుళాయి కనెక్షన్లకు సంబంధించిన బిల్లు చెల్లించాల్సిందేనని చెబుతున్నారని తెలిపారు. అదనంగా నమోదు చేసిన తాగునీటి కుళాయి కనెక్షన్ ను రద్దు చేయాలని సచివాలయం, నగరపాలక సంస్థ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటువంటి సమస్య నగరపాలక సంస్థ పరిధి లో మరి కొందరికి కూడా ఉన్నట్లు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అదనపు తాగునీటి కుళాయి కనెక్షన్ రద్దు చేయకపోవడం కారణంగా ఇంటి పన్ను పేరు మార్చుకోవడం కూడా వీలుపడక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కావున ఇప్పటికైనా రికార్డుల్లో తప్పుగా నమోదైన అదనపు కుళాయి కనెక్షన్ ను రద్దు చేసి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ అలీం బాషా ను కోరారు.

# అన్నదాతల ఆందోళన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

**– తక్కువ ధరకే బ్రోకర్లకు అమ్ముకుంటున్న రైతులు**



**తెనాలి, మేజర్ న్యూస్ :** రైతు సేవ కేంద్రాల ద్వారా 75 కిలోల బస్తా రూ. 1792 లకు అమ్ముకోవాల్సిన రైతు పైన ప్రకృతి భయంతో బ్రోకర్లకి రూ. 1250, 1300కే అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారు. ధాన్యం దిగుబడి ధర తగ్గిపోవడంతో అన్నదాతలు ఆందోళన పడుతున్నారని ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి విమర్శించారు. మంగళవారం చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి హుస్సేన్ వలి తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం 75 కిలోల బస్తా బయట మార్కెట్లో రూ. 1480 ఉండగా ఈ సంవత్సరం రూ. 1280 కి వ్యాపారులు కొంటున్నారని తెలిపారు. గత సంవత్సరం 35 నుంచి 40 బస్తాలు దిగుబడి రాగా ఈ సంవత్సరం 25 నుండి 30 వస్తాలు లోపే వస్తుందని పేర్కొన్నారు. గత నెలలో మెంతా తుఫాన్ కారణంగా వరి దిగుబడి తగ్గిందని కొన్నిచోట్ల చేను పడిపోయినా గాని ప్రభుత్వం కనీసం నమోదు చేయడానికి కూడా అంగీకరించ పోవడం శోచనీయం అన్నారు. 25 నుంచి 32 బస్తాలు ధాన్యం కౌలు రూ. 25 నుంచి రూ. 40 వేల కౌలు ఉందని తెలిపారు. వరి చేలు పడిపోవటం కారణంగా గంటలో హార్వెస్టింగ్ కావలసిన చేలు మూడు గంటలు నాలుగు గంటలు కూడా పడుతుందని దీని ప్రకారం ఎకరానికి రూ. 13 వేలు దాకా హార్వెస్టింగ్ కి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక మిల్లర్లు ఇక్కడ తేమశాతం 17 చూపిస్తే అక్కడ 21 శాతం వస్తుందని రైతులు దగ్గర నాలుగు నుండి ఐదు కిలోలు తరుగు తీస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. పసుపు చేలు చూస్తుంటే బాగా ఉన్నాయనుకుంటే మెంతా తుఫాన్ కారణంగా పసుపు గాలికి కదిలి నీళ్లు నిలబడి పసుపు కుళ్ళ వచ్చిందని రైతులు ఆందోళన పడుతున్నట్లు సాంబిరెడ్డి తెలిపారు. ఒకేసారి కోతలు రావటం వలన హార్వెస్టింగ్ మిషన్లు వరద ఏర్పడిందని పట్టాలు లేకపోవడం రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఆయన వివరించారు. ప్రభుత్వం రైతుల కౌలు రైతుల ధాన్యం కొనుగోలుకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఈనెల 6, 7 తేదీల్లో బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ సాంస్కృతిక మహోత్సవం

**– ప్రముఖ సినీ నటులు బ్రహ్మానందంకు జాతీయ స్థాయి జీవన సాఫల్య పురస్కారం**



**తెనాలి, మేజర్ న్యూస్:** బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ 20 వ తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవం స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు తెలిపారు. స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో సోమవారం బొల్లిముంత ఫౌండేషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6, 7 తేదీల్లో ఈ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 7 వ తేదీన ప్రముఖ సినీ నటులు కె బ్రహ్మానందంకు బొల్లిముంత శివరామకృష్ణ జాతీయ స్థాయి జీవన సాఫల్య పురస్కారం తో పాటు రూ. 1 లక్ష నగదు పారితోషికం అందించనున్నట్లు చెప్పారు. 6 వ తేదీన అంతర్జాతీయ రంగస్థల దిగ్గజం గుమ్మడి గోపాలకృష్ణకు విశిష్ట రంగస్థల కళాపురస్కారంతో పాటు రూ. 25 వేలు నగదు పారితోషికం అందించనున్నట్లు చెప్పారు. బొల్లిముంత శివరామకృష్ణ విశిష్ట సాహితీ పురస్కారం, రూ. 25 వేలు పారితోషికం ప్రజా సాహితీ పత్రిక సంపాదకులు కొత్తపల్లి రవిబాబుకు అందించనున్నట్లు చెప్పారు. ప్రస్తుత కాలంలో పిల్లలకు భాషపై ఆసక్తి తగ్గుతున్నదన్నారు. సైన్స్ వైపు మరలుతున్నారని దానితో పాటు దేశ సాంస్కృతిక కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మైత్రీ హాస్పటల్ ఎండీ డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్ మాట్లాడుతూ బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ కళల కాణాచిలో గత వైభవాన్ని చాటిచెప్పేలా తెలుగు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గత 20 ఏళ్లుగా ఫౌండేషన్ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఫౌండేషన్ కార్యదర్శి చందు సుబ్బారావు మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ నెల 6 వ తేదీన తెలుగు సాహిత్యం వ్యక్తిత్వ వికాసం పై కేంద్ర సాహిత్యం అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫసర్ నారిశెట్టి వెంకటకృష్ణారరావు, అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావులు ప్రసంగిస్తారని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల కవుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు చెప్పారు. నంది పురస్కార గ్రహీత సైదా బృందంచే జుగల్ బందీ కార్యక్రమం ఉంటుందన్నారు. విజయవాడ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ బృందంచే భువన విజయం సాహితీరూపం నిర్వహిస్తామని చెప్పారు. 7 వ తేదీన తెనాలి కూచిపూడి కళాకారిణులతో మహానాట్య సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. విభిన్న రంగాల్లో పనిచేస్తున్న వారితో పాటు కళారంగ ప్రముఖులకు సత్కార కార్యక్రమ జరుగుతుందని చెప్పారు. అనంతరం కార్యక్రమ బ్రోచుర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొల్లిముంత ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొల్లిముంత కృష్ణ, వీజీకే ఫౌండేషన్ కార్యదర్శి తుమ్మల కిషోర్ బాబు, ధను మీడియా ఎడ్వైజర్ మైనేని రాఘవ, కనపర్తి బెన్హర్, ఈవో హరిప్రసాద్, వైష్ణవి కళాశాల ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు, ప్రియదర్శిని కళాశాలల ప్రిన్సిపాల్ చింతల శ్రీనివాస్, కనపర్తి రత్నాకర్, తన్నీరు శంకర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నెట్ బాల్ పోటీలలో వాగ్దేవి డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మహిళల నెట్ బాల్ పోటీల జట్ల ఎంపిక నవంబర్ 28 మరియు 29 తేదీలలో యూనివర్సిటీ నందు నిర్వహించారు. ఈ ఎంపికలలో యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల క్రీడాకారిణులు పాల్గొన్నారు. మా వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థు లు షేక్ దిల్ అఫ్రోజ్, కుంచాల నందినిలు యూనివర్సిటీ టీంకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్ తెలిపా రు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నెట్ బాల్ టోర్నమెంటుకు షేక్ దిల్ అఫ్రోజ్, కుంచాల నందినీలు ఎంపికవ్వడం మా కళాశాలకు గర్వ కారణమన్నారు. జనవరి 09 2026 న మచిలీ పట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా పోటీల లో యూనివర్సిటీ టీం తరఫు న ఆడతారని కళాశాల సెక్రటరీ %ఁ% కరెస్పాండం ట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు.కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల చైర్మన్ కాట్ల రామకోటేశ్వరరావు, కళాశాల డైరెక్టర్స్ ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు,సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, ఫిజికల్ డైరెక్టర్ డా. రాజా మెర్సిన్, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందించారు.



# రెయిన్ బో బ్లడ్ బ్యాంక్‌కు ఉత్తమ సేవా అవార్డు

**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు కొత్తపేట లోని కన్నెగంటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రెయిన్ బో బ్లడ్ బ్యాంక్" కు ఉత్తమ సేవా అవార్డు దక్కింది. జాతీయ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా డి ఎం హెచ్ వో, ఏపీ శాక్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదగా అవార్డును సంస్థ డైరెక్టర్ తొట్టెంపూడి నవీన్ చక్రవర్తి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెయిన్బో బ్లడ్ బ్యాంక్ లో రక్త పరీక్షలకు అధునాతన పరికరాలు, క్వాలిఫైడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తున్నట్లు చెప్పారు. అవసరమైన వారికి నాణ్యమైన రక్తాన్ని అందిస్తూ పేదవారికి, ఆర్థిక స్తోమత లేనివారికి ఉచితముగా అందించటానికి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. సేకరించిన బ్లడ్ బ్యాగుల నుండి 30% ప్రభుత్వ ఆసుపత్రుల వారికి అందిస్తూ, ప్రతీ బ్లడ్ డోనర్స్ రక్త నమూనాలను 4వ జనరేషన్ ఎలిసా మెథడ్ లో పరీక్షలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హెచ్ఐవి మీద అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తూ ఈ అవార్డు కి ఎంపిక అవటం జరిగింది అని చైర్మన్ వి. ఆర్. కన్నెగంటి హర్షం వ్యక్తం చేశారు. ఇది సంస్థలోని సభ్యుల సమిష్టి కృషికి వచ్చిన గుర్తింపు అని సూచించారు.

# బాల్య వివాహాల నివారణకు చేయూత అందిస్తాం

**– తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు**





గుంటూరు, మేజర్ న్యూస్: భారత ప్రభుత్వ%శీ%, కేంద్ర మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ ను క్రాఫ్ట్ జిల్లా సమన్వయకర్త కోలా సమీర్ కుమార్, వన్ స్టాప్ సెంటర్ న్యాయవాది విజయలక్ష్మి ,క్రాఫ్ట్ సిబ్బంది వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బాల్య వివాహ ముక్త భారత్ గురించి తెలియజేసి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ పత్రం మీద ఎమ్మెల్యే ల సంతకము తీసుకున్నారు. బాల్య వివాహ ముక్త భారత్ మరియు బాల్య వివాహ రహిత గుంటూరు జిల్లా కి ఎమ్మెల్యే లు వారి సంపూర్ణ మద్దతుని సహకారాన్ని అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.



# స్వర్ణ పంచాయితీ యాప్ ద్వారా ఇంటి పన్నులు చెల్లించాలి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రజలు స్వర్ణ పంచాయితీ యాప్ ఆన్లైన్ ద్వారా ఇంటి పనులు చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారి బివి సాయికుమార్ కోరారు. గుంటూరు మండలం చల్లావారిపాలెం గ్రామ పంచాయితీని మంగళవారం డిపిఓ సందర్శించారు. యాప్ ద్వారా ఇంటి పన్ను చెల్లించిన యజమానికి రసీదు అందించారు. వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఘన వ్యర్థాల నుంచి సంపద సృష్టించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. తొలుత డిపిఓ మల్లవరం గ్రామాన్ని సందర్శించారు. స్వామిత్వ యాప్ ద్వారా గృహాల మ్యాపింగ్ ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఆళ్ల సత్యానంద్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి వారధి ఫౌండేషన్ సభ్యులు వితరణ

**– సుమారు 1.50 లక్షలతో పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు**



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** కొందరు మనకు ఉన్న దాంట్లోనే ఇతరులకు సాయం పడదాం..అనే ఆశయం తో వివిధ కార్యక్రమాల ద్వారా సమాజ సేవ కు ముందుకొస్తారు.. ఇలాంటి కోవలోనే తెలంగాణ కు చెందిన యువకుడు తర తమ ప్రాంతీయ భేధాలు లేకుండానే సమాజ సేవకు వారధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా తమ తోడ్పాటు ను అందిస్తున్నారు.వివరాల్లోకి వెళితే వారధి ఫౌండేషన్ సంస్థ సభ్యులైన గెల్లి సంతోష్ చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించి తన స్నేహితులు ఏర్పాటు చేసిన స్వచ్ఛంధ సేవా సంస్థ వారధి ఫౌండేషన్ సభ్యులు గా కొనసాగుతున్నారు.ఇటీవలి కాలంలో తన కుమారుడు గీతాన్ష్ శ్రీరాం 6వ పుట్టినరోజు కానుకగా దాచేపల్లి పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్సీ) అభివృద్ధి కొరకు సుమారు 1.50 వేలతో పాఠశాల లో ఒక గది నిర్మాణం తో పాటు వివిధ పనులు తాను,తన స్నేహితుల సహకారం తో పాఠశాల ను సుందరంగా తీర్చిదిద్దారు.మంగళవారం తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు.అధేవిదంగా విద్యార్థులకు ఆట వస్తువులు అందించారు.కేవలం కుమారుడు పుట్టినరోజు కానుకగా పాఠశాల ను అద్భుతంగా తీర్చిదిద్దిన సంతోష్,దివ్య దంపతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మోజెస్, పాఠశాల ఉపాధ్యాయులు , వారధి ఫౌండేషన్ ప్రెసిడెంట్ తగరం ఆనంద్ కుమార్ అభినందించారు.వీరితో పాటు పాఠశాల లోని ఇతర ఉపాధ్యాయులు,విద్యా శాఖ అధికారులు సంతోష్ దంపతులను అభినందించారు.

# తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వైవి నారాయణ మాట్లాడుతూ ప్రపంచమంతా కాలుష్య నివారణ దిశగా పోరాడుతుందని కాలుష్య నివారణ నిర్మూలన అనేది ఏ ఒక్కరి వలన ఏ ఒక్క ప్రభుత్వం వలన అయ్యే పని కాదని దీనికి ప్రతి ఒక్కరు కాలుష్య నివారణ తమ బాధ్యత గా తీసుకొని తగిన చర్యలు తీసుకుంటేనే కాలుష్యం అనేది అదుపులోకి వస్తుందని అన్నారు. కాలుష్యం తగ్గినప్పుడు భూమి వేడెక్కకుండా ఉంటుంది దీనితో అన్ని జీవరాసు లు మానవులు, తమ మనుగడను సాగించగలు గుతాయని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల విని యోగం వ్యర్థ జలాల నిర్వహణ తదితర కార్యక్ర మాలు కాలుష్యాన్ని నియంత్రించేందుకు దోహద పడతా యని ఇంతే కాకుండా క్లీన్ డెవలప్మెంట్ మెకానిజం ప్రాజెక్టు ద్వారా పట్టణ ప్రాంతాలలో కాలుష్యం తగ్గించవచ్చని డాక్టర్ వైవి నారాయ ణ తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్ డి మహేష్ బనిషా ఎస్.కె తర్జీల విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమం లో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయండి

**మొదటి పేజీ తరువాయి**

సంబంధించిన సాంకేతికతలను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, యూనివర్సిటీ హ్యాథ్ ల్యాబ్ రీసెర్చ్ సెంటర్ సీఈవో డాక్టర్ క్రోవి రాజశేఖర్, ఎంటర్ప్రెన్యూర్ ఇన్నోవేషన్ విభాగం డైరెక్టర్ శ్రీనివాసన్ తిరుమలై, ఏఐసీటిఈ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహ స్థాపనకు స్థలం కేటాయించండి

**– జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియాకి బీజేపీ బిజెపి జిల్లా రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి**



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా వారు ఈ దేశానికి చేసిన సేవలను భావితరాలకు గుర్తు చేసే విధంగా గుంటూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలో వారి విగ్రహాన్ని రాజేంద్రనగర్ వెల్కమ్ హోటల్ ఎదురు, జిటి రోడ్ చుట్టుగుంట దగ్గర వారి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియాని కలిసి అటల్ బిహారీ వాజ్ పేయి చేసిన సేవలకు గుర్తుగా భవిష్యత్తు తరాలకు మార్గదర్శనం తెలియ జేయాలనే సంకల్పంతో వారి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, మీడియా ప్యానలిస్టు తాడువాయ్ రామకృష్ణ, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, బిజెపి సీనియర్ నాయకులు నేరెళ్ల మాధవరావు, పాలపాటి రవికుమార్, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, పునీత్ అశోక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## 14 మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడేషన్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలోని 14 మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా సెలక్షన్ కమిటీ సమావేశంలో ఆమోదించారు. జిల్లాలో మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయుటకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్ గ్రేడ్ చేసిన అంగన్వాడీ కేంద్రాల్లో నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం హెల్పర్స్ నియామకానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఐ సి డి ఎస్ పిడీ ప్రసూన, డిఇఓ రేణుక, డిఎంహెచ్ఓ డా. విజయలక్ష్మి, సిడిపివోలు పాల్గొన్నారు.



## రెవెన్యూ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రెవెన్యూ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో రెవెన్యూ అంశాలు పట్ల అందిన ఆర్జీలపై నియోజక వర్గం స్థాయిలో రెవెన్యూ నోడల్ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ అందిన ప్రతీ ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పట్ల పూర్తి అవగాహన పొందాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ నామమాత్రంగా నిర్వహించటం లేదని ప్రతి ఒక్కరూ గ్రహించాలని స్పష్టం చేశారు. ఎస్.ఎల్.ఏ కాల పరిధి దాటకుండా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడి సమస్య పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని తద్వారా మరల సమస్య వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. తహసిల్దార్ లు సోమవారం అందుకున్న అర్జీల పట్ల శుక్రవారం నాటికి స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలని చెప్పారు. బియ్యం కార్డు వంటి సేవా పరమైన అంశాలు వచ్చేటపుడు నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు సహకరించాలని సూచించారు. బియ్యం కార్డుకు వచ్చే దరఖాస్తులు పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ విభాగాల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహం





**గురజాల, మేజర్ న్యూస్ :** గురజాల పట్టణములో కొలువై ఉన్న శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి 427 వ తిరునాళ్ళ మహోత్సవాలు మూడవరోజు మంగళవారం అమ్మవారి ఉత్సవ విగ్రహం సింహ వాహనంపై ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయం చుట్టూ అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపుగా జరిపారు. ఈ ఉత్సవ సందర్భంగా పూజాదికారి పిన్నెల్లి సుబ్రహ్మణ్యం శాస్త్రి నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహం గ్రామ పురవీధుల గుండాతీసుకొని వెళ్ళినారు. మూడవరోజు ఉత్సవాలలో నూతన పాలకమండలి చైర్మన్ చీతిరాల సుబ్బారావు, రెంటాల నాగేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది తోపాటు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. దేవాలయం నకు రంగు రంగుల విద్యుత్ దీపాలతో విద్యుత్ అలంకరించారు. దేవాలయం విద్యుత్తు కాంతులతో విరాజిల్లుచున్నది.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేయాలి

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అవగాహన, ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలను సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగానికి ఆకర్షితులవుతున్న వారిని ప్రాథమిక దశలోనే గుర్తించేలా విద్యాసంస్థలు, వసతి గృహాల్లో అధికారులు నిరంతర పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడినవారు వ్యసనపరులుగా మారకముందే వారికి అవసరమైన కౌన్సిలింగ్, సైకలాజికల్ సపోర్టు, డి అడిక్షన్ సెంటర్లలో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో, కళాశాలలో ఈగల్ క్లబ్బులను ఏర్పాటుచేసి నోడల్ అధికారులు, సభ్యుల వివరాలను అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు కోసం పోలీస్ శాఖకు అందించాలన్నారు. విద్యాసంస్థలలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి నిర్వహించిన అవగాహన కార్యక్రమాల వివరాలను తదుపరి సమావేశం నాటికి అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సంక్షేమ హాస్టల్స్ లోను నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మత్తు, మాదక ద్రవ్యాల దిశగా అడుగులు వేయకుండా అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. మత్తు, మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం, తయారీ, సరఫరా వంటి సమాచారం ఎక్కడ ఉన్నా తక్షణం పోలీసు అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. వైద్యుల సలహాల మేరకు మాత్రమే మందుల దుకాణాలలో మత్తు కలిగించే వైద్య మందులు అమ్మకాలు జరిగేలా డ్రగ్ కంట్రోలర్ అధికారులు నిరంతరం తనిఖీ నిర్వహించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులు, యువతకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగేలా విస్తృత స్థాయిలో సదస్సులు, ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో నవంబరు 1వ తేది నుంచి 28వ తేదీ వరకు 12 కేసులు నమోదు చేసి, 42 మందిని అరెస్టు చేశామని, ఒక వాహనం సీజ్ చేశామన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి యువతకు అవగాహన కోసం సంకల్పమ్ కార్యక్రమం ద్వారా సదస్సులు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. మాదక ద్రవ్యాల




వినియోగంను అరికట్టడానికి పోలీస్ శాఖ రూపొందించిన ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకూల్ జిందాల్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి అరుణ కుమారి, అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పార్థసారథి, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మి, డీఈవో రేణుక, తెనాలి ఆర్డీవో శ్రీహరి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి మయూరి , విబిన్న ప్రతిభావంతులు ఇన్చార్జి ఎడీ దుర్గాబాయి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఐసిడిఎస్ పిడి ప్రసునా, జిల్లా జైలు సూపరింటెండెంట్ బి కాంతరాజ్, డ్రగ్ కంట్రోలర్ ఏడీ లక్ష్మణ్, జి జి హెచ్ డి అడిక్షన్ సెంటర్ మానసిక వైద్యులు డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటా పాటలతో చిన్నారుల వికాసానికి బాటలు వేయాలి

## వాసవినగర్ మోడల్ ఫౌండేషన్ స్కూల్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంలో నిర్లక్ష్యం తగదు..
- అంగన్వాడీ టీచర్లకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక..





**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆటా పాటలతో చిన్నారుల వికాసానికి బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గుంటూరు నగరంలోని వాసవినగర్ మోడల్ ఫౌండేషన్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫౌండేషన్ స్కూల్ లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రంతో సహా ఐదవ తరగతి వరకు ఉన్న అన్ని తరగతులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను పరిశీలించారు. వారి ఎత్తు, బరువులను స్వయంగా పరిశీలించారు. ఆటా పాటలతో, బోధన పరికరాలతో చిన్నారులకు బోధించే విధానాన్ని తనిఖీ చేసి ప్రతి రోజు ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారుల మానసిక వికాసానికి తోడ్పడే విధంగా ఉండాలన్నారు. ఫౌండేషన్ స్థాయిలోనే నైతిక విలువలతో కూడిన ఉన్నత ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఏ ఒక్క చిన్నారి తక్కువ బరువు, ఎత్తు కలిగి ఉండరాదని, పౌష్టిక ఆహారం అందించడం, నిర్దేశిత ప్రమాణాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం జరగాలని ఆదేశించారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ఉన్న అన్ని తరగతులను పరిశీలించారు. విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేసి విద్యా ప్రమాణాలు తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించే పరీక్షల విధానాన్ని పరిశీలించారు. తానే ఉపాధ్యాయునిగా మారి మూడవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ బోధనకు ఉపాధ్యాయులు కట్టుబడి ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, సమాజం నడవడికను తీర్చిదిద్దుటకు, మార్గదర్శకం ఇచ్చుటకు ఒక సాధనం అన్నారు. గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. చిన్నారులకు తయారు చేస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు. మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణ, పాఠశాల పరిశుభ్రతలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, ఉప విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర రావు, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి - సిడిపిఓ రాజేశ్వరి




**మాచవరం , మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం(ఆర్.టి.ఐ) పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని పిడుగురాళ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పి. రాజేశ్వరి అన్నారు. మంగళవారం మాచవరం గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా మీ గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులపై వివిధ రకాల సమాచారాలపై ఈ యాక్ట్ ద్వారా రుసుము చెల్లించి తగిన సమాచారాన్ని పొందవచ్చునన్నారు. అలాగే లింగ వివక్షత చూడకుండా పురుషులతో పాటు మహిళలను కూడా సమానంగా చూడాలని ఆమె సూచించారు ఆడవాళ్ళపై వేధింపులు చేసే వారిపై చట్టపనమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే బాల్య వివాహాలను నిషేధించాలని చిన్నారులను పనిలో పెట్టుకోవద్దు అని వారిని పాఠశాలకు పంపించాలని ఆమె సూచించారు. అలాగే అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భిణీలకు పౌష్టికాహారంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కే కోటేశ్వరమ్మ పి అంజలి ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలును, జరుగుతున్న అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## -ఎంఎస్ఎస్ భవన్ లో జరిగిన పట్టణ పార్టీ సమావేశంలో అధ్యక్షులు పడవల మహేష్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం డా.ఎంఎస్ఎస్ భవన్ లో పట్టణ వార్డ్ కమిటీ నాయకులతో సమావేశం పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్ అధ్యక్షతన నిర్వహించారు.గత ఏడాదిన్నర కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాంరు. పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ న్యాయం చేస్తుందని,ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ గారు మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికే నారా లోకేష్ ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయమని, గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని,ప్రభుత్వం చేసిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం శ్రేణులకు పడవల మహేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య,టీటీడీ బోర్డు మెంబెర్ తమ్మిశెట్టి జానకిదేవి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు,టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తి కొండ ధనుం జయరావు,టీడీపీ నాయకులు,వార్డు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బండలాగుడు ప్రదర్శనస్థలాన్ని పరిశీలించిన నగర పంచాయతీ కమిషనర్



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల శ్రీ పాత పాటేశ్వరి అమ్మవారి తిరు ణాల సందర్భంగా ఈనెల 5న జరగనున్న ఎద్దు బండలాగుడం ప్రదర్శన స్థలాన్ని పరి శీలించిన గు రజాల నగర కమిషనర్ వై వి ఎల్ శివన్నారాయణ రావు మంగళవారం పరిశీ లించారు, అదేవిధంగా కూటమి నేతలు పోటు నాగే శ్వరరావు, నవు లూరి శ్రీరామ్మూర్తి, రైతు సంఘ కమిటీ సభ్యులు బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

# వృద్ధుల ఆశ్రమంలో రమేష్ జన్మదినం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమతో వ్యవహరించాలని జన చైతన్య సమితి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడు మండలంలోని హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన సత్తెనపల్లి ఎల్ఐసి ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షులు మంచాల రమేష్ జన్మదిన సందర్భంగా మంగళవారం రాత్రి సత్తెనపల్లి లోని ఆదరణ వయోవృద్ధుల శరణాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బుచ్చయ్య పాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ వృద్ధులకు రమేష్ జన్మదిన రోజున అన్నదానం ఏర్పాటుకు సహకారం అందించటం సంతోష్ కి మన్నారు.ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి వ్యవస్థాపన అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు, ఆదరణ వృద్ధుల శరణాలయం నిర్వాహకులు కొమ్ముమ్మవరపు రిషిత తదితరులు పాల్గొన్నారు. ముందుగా వృద్ధుల మధ్య రమేష్ జన్మదిన కేకును పూర్ణ చంద్రరావు,సాంబశివరావు వృద్ధులతో కట్ చేయించి వృద్ధులకు వారు తినిపించారు.

# బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



**మంగళగిరి,మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని ఓ విశ్వవిద్యాలయం వసతి గృహంలో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాపట్ల జిల్లా పోతురాజు కొత్తపాలెంకు చెందిన సురేష్ రెడ్డి (20) ప్రవేటు విశ్వవిద్యాలయం లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రతిరోజూ తన స్నేహితులతో కలిసి వసతి గృహం నుంచి బయలుదేరి తరగతులకు వెళ్లే సురేష్ రెడ్డి మంగళవారం వెళ్లలేదు. తాను తరువాత వస్తానని చెప్పి వసతి గృహంలోనే ఉండిపోయాడు. మధ్యాహ్నం వసతి గృహానికి చేరుకున్న విద్యార్థులు సురేష్ రెడ్డి ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కిలో గంజాయి స్వాధీనం నలుగురు యువకుల అరెస్టు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో లంకెలకురపాడు గ్రామ శివారులోని చెరువు కట్ట వద్ద చాగంటివారిపాలెం గ్రామమున కు చెందిన బోరిగర్ల నాగరాజు, మధిర లక్ష్మి రెడ్డి, కుమ్మేత మహేశ్వర రెడ్డి, లంకెలకూరపాడు గ్రామానికి చెందిన క్రిస్టిపాటి శివ నాగి రెడ్డి అను నలుగురు యువకులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నామని ముప్పాళ్ళ ఎస్ఐపి అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం జరిగిన ఈ సంఘటనలో ఈ నలుగురిపై గతంలో కూడా కేసులు ఉన్నాయని వివరించారు. రిమాండ్ నిమిత్తం గౌరవ కోర్టు నందు బుధవారం హాజరు పరచనున్నట్లు ఎస్.ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ మాట్లాడుతూ మత్తుకు బానిసలవుతూ, తమ జీవితాలను నాశనం చేసుకొని, కుటుంబాలని దూరం చేసుకోవద్దని,మంచి నడవడికతో మెలగాలని యువతకు తెలియచేశారు.

# 13 న మెగా లోక్అదాలత్



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఈ నెల 13న జరిగే జాతీయ లోక్అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని న్యాయమూర్తులు న్యాయవాదులను కోరారు. తెనాలి బార్ అసోసియేషన్ న్యాయవాదులతో న్యాయమూర్తులు మంగళవారం సమావేశం నిర్వహించారు. రాజీ అయ్యే అవకాశం ఉన్న కేలున్నీ రాజీ అయ్యేలా చొరవ చూపాలని తెనాలి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి. శ్రీనివాసులు సూచించారు. న్యాయమూర్తులు పవన్ కుమార్, రాజశేఖర్, వివేక్ వర్ధన్, బార్ అసోసియేషన్ సెక్రటరీ హరిదాసు గౌరీ శంకర్ , సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# దాడి ఘటనపై కేసు నమోదు

**తెనాలి, మేజర్ న్యూస్ :** దాడి ఘటనపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కుటుంబ కలహాల నేపథ్యంలో పట్టణ ఐతానగర్ వైవీఆర్ కాలనీకి చెందిన కిరణ్‌కుమార్‌పై అతని బావమరిది నవీన్ దాడి చేశాడు. కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు టూ టౌన్ పోలీసులు తెలిపారు.

# నేడు కేంద్ర గిరిజన శాఖా మంత్రి గుంటూరు పర్యటన

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జుయల్ ఓరామ్ మంగళ, బుధ వారాల్లో పర్యటనకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం సాయంత్రం విజయవాడ చేరుకుని, రాష్ట్ర అతిథి గృహంలో బస చేసి., బుధవారం ఉదయం 10 గంటలకు కె.ఎల్. యూనివర్సిటీలో జరిగే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ (ఇ.ఎం.ఆర్.ఎస్) జాతీయ సాంస్కృతిక, సాహిత్య, కళా ఉత్సవ్ (ఉధ్భవ్) 2025లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఒంటి గంటకు బయలుదేరి విజయవాడ చేరుకుని అచ్చట నుండి న్యూ ఢిల్లీ వెళతారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## నేడే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో

# జాబ్ మేళా

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో ఈ నెల 03-12-2025వ తేదీన అనగా రేపు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆంధ్రా ముస్లిం కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గుంటూరు జిల్లా లో ఉన్న యువతి యువకులు ఈ జాబ్ మేళా నందు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందవలసిందిగా కోరుచున్నాము. ఈ జాబ్ మేళా కు ఎస్ఎస్ సి, ఐటి ఐ లేదా గ్రాడ్యుయేషన్ డిగ్రీ పొందిన 18-35 సం॥ల వయసు గల నిరుద్యోగ యువకులు వారి బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు,పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు. గుంటూరు - పొన్నూరు రోడ్డు లోని ఆంధ్రా ముస్లిం కళాశాలలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. అదనపు వివరాలకు **సంప్రదించవలసిన నంబర్లు : -** నరేష్ డి ని 986-636-6187 లేదా కృపానందం ఎన్ ని 958-179-4605 నంబర్లలో సంప్రదించండి.

**ఔత్సాహిక యువతి యువకులు ముందుగా**

https://naipunyam.ap.gov.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు టోల్ ఫ్రీ నంబర్: 9988853335, 8712655686, 8790118349, 8790117279, పైన తెలిపిన నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి పోస్టింగ్ ఇవ్వాలి

### - డి.వై.ఎఫ్.ఐ

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** కానిస్టేబుల్ పోస్టుల ఎంపికై 2 నెలల నుండి శిక్షణ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు వెంటనే శిక్షణ ఇచ్చి పోస్టింగ్ ఇవ్వాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 2022 నవంబర్28న 6100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. అర్హత పరీక్షలో95,208 మంది అర్హత సాధించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 2025 జనవరి,ఫిబ్రవరిలో ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించగా 40వేల మంది అర్హత సాధించారన్నారు. జూన్‌లో మెయిన్స్ పనీక్షలు నిర్వహిచి ఆగష్టులో రిజల్ట్స్ ఇచ్చినప్పటికీ క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఇంత వరకు శిక్షణ ఇవ్వలేదన్నారు. దీనితో పాటు మెడికల్ టెస్ట్‌లు సైతం పూర్తి చేసుకుని 2 నెలల అవుతున్నా నేపథ్యంలో అభ్యర్థులు మానసిక ఒత్తిడికి గురౌవుతున్నారన్నారు. ఒక ప్రక్క రాష్ట్రంలో పారిశ్రామికాధిపతులతో కోట్ల రూపాయాల ఓప్పందాలు చేసుకుంటూ లక్షల ఉద్యోగాలు వస్తాయని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నారు తప్పా ఆచరణలో సెలక్ట్ అయిన అభ్యర్థుల పట్ల నిర్లక్ష్యం సరైనది కాదన్నారు. మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలని, తక్షణమే ట్రైనింగ్ ఇచ్చి పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డి.వై.ఎఫ్.ఐ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరూ కాలుష్యకారకాలపై అవగాహన పెంచుకోవాలి

## జాతీయ కాలుష్య నిరోధక దినోత్సవం సందర్భంగా పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేత**

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న భారత ప్రభుత్వం జాతీయ కాలుష్య నిరోధక దినోత్సవంను నిర్వహిస్తుంది. గాలి, నీరు, నేల కాలుష్యం వల్ల కలిగే హానికర ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ), ప్రాంతీయ కార్యాలయం - గుంటూరు ఆధ్వర్యంలో గుంటూరులోని భారతీయ విద్యా భవన్ విద్యాశ్రమ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎండీ. నజీనా బేగం, ఏపీపీసీబీ గుంటూరు జిల్లా పర్యావరణ ఇంజనీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఈ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. గాలి, నీరు, నేల కాలుష్యానికి కారణమయ్యే చర్యలను నివారించడం, పర్యావరణ చట్టాలను పాటించడం, మరియు పరిశ్రమల్లో పర్యావరణ సురక్షిత మార్గాలను అవలంబించడం అవసరమని ఆమె ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ విద్యా భవన్ విద్యాశ్రమ పాఠశాలలో ఎస్సేయ్ రైటింగ్, డ్రాయింగ్, ఈలోక్యూషన్ పోటీలను 'జాతీయ కాలుష్య నిరోధక దినోత్సవం' అంశంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకత, పర్యావరణంపై అవగాహనను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేసి ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా నజీనా బేగం మాట్లాడుతూ, కాలుష్యాన్ని నివారించడం కేవలం ప్రభుత్వ లేదా పరిశ్రమల పని మాత్రమే కాదని, ప్రతి వ్యక్తి, కుటుంబం, విద్యార్థి, ఉపాధ్యాయులు సమిష్టిగా బాధ్యత వహించవలసిందని పేర్కొన్నారు. గాలి, నీరు, నేల కాలుష్యాన్ని తగ్గించడం, వ్యర్థాల సరైన నిర్వహణ, పునర్వినియోగం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు ప్రతీ రోజూ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమవ్వాలని ఆమె సూచించారు.




పి. రామచంద్ర రాజు, ట్రెజరర్, రెడ్‌క్రాస్ సొసైటీ (రాష్ట్ర శాఖ) మాట్లాడుతూ,"చెట్లు నాటడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలి" అని తెలిపారు. అలాగే, భారతీయ విద్యా భవన్ విద్యాశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్. హేమాబా మాట్లాడుతూ, విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంచడం ఎంతో అవసరమన్నారు. డి. తిరుపతి రెడ్డి, పర్యావరణ కోఆర్డినేటర్, పాఠశాల విద్యార్థుల్లో పర్యావరణ హిత జీవనశైలిని అలవరచుకునే అలవాటు పెంపొందాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, పాల్గొనేవారు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించి, భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షకులుగా ఎదగడానికి ప్రేరణ పొందారు. ఏపీపీసీబీ గుంటూరు ఆర్ ఓ ఈ తరహా అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ, సమాజంలోని ప్రతి వర్గానికి పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతిబద్ధతను ఏర్పరచాలని సంకల్పించింది.



# సొసైటీ కుంభకోణాలపై విచారణ వేగవంతం

## - మంగళగిరి,కురగల్లు పిఎసిఎస్ ను సందర్శించిన క్రైమ్ బ్రాంచ్ డిఎస్పీ మధుసూధనరావు

**- సీ.ఈ.ఓ. రమేష్ పై క్రిమినల్ కేసు నమోదు**

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి, కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో (పిఎసిఎస్) లలో జరిగిన రూ.15కోట్లకు పైగా జరిగిన కుంభకోణంపై అధికారులు విచారణ వేగవంతం చేశారు. సిసిఆర్సిఎస్ (కమిషనర్ ఫర్ కోపరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ) కమిషనర్ అహమ్మద్ బాబు ఆదేశాల మేరకు గుంటూరు డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు అయిన వీరాంజనేయులు, మురళీకృష్ణలు సి.ఇ.ఓ. రమేష్ పై మంగళగిరి పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి, కురగల్లు పిఎసిఎస్, జీడిసిసి బ్యాంకుల విచారణ చేపట్టేందుకు తులసీ భ్రమరాంబ, సరళ, జయదాసు, భావన్నారాయణరాజు నలుగురితో కూడిన బృందాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా నియమించినట్లు తెలియజేశారు. మంగళగిరి పిఎసిఎస్ లో ఇప్పటికి 18 మంది ఖాతాదారులు నకిలీ బాండ్లతో 1కోటి 99 లక్షలు, కురగల్లు పిఎసిఎస్లో 110 ఫిక్స్ డిపాజిట్ నకిలీ బాండ్లతో 7 కోట్ల 38 లక్షల రూపాయలు నగదు దోపిడీకి గురైందని తెలియజేశారు. ఇంకా బాధితులు, నకిలీ బాండ్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, ఆదిశగా విచారణ సాగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 20 వరకు సి.ఇ.ఓ. రమేష్ అందుబాటులోనే ఉన్నారని, ఆ తరువాతే అమెరికా వెళ్లినట్లు ప్రాథమిక సమాచారం వచ్చినట్లు పేర్కొన్నారు.

**మంగళగిరి, కురగల్లు సొసైటీలను పరిశీలించిన క్రైమ్ డిఎస్పీ**

మంగళగిరి, కురగల్లు పిఎసిఎస్ లో జరిగిన కుంభకోణంపై పోలీసులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల




మేరకు గుంటూరు క్రైమ్ బ్రాంచ్ డిఎస్పీ మధుసూధనరావు మంగళగిరి, కురగల్లు పిఎసిఎస్ లను మంగళవారం పరిశీలించారు. జరిగిన ఘటనపై ఆయా పిఎసిఎస్ చైర్మన్లను వివరాలను అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. కురగల్లు గ్రామంలోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద మోసపోయిన రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేస్తున్నామని. రైతులకు న్యాయం చేసేవిధంగా కేసును వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, రూరల్ సిఐలు వీరాస్వామి, ఎ.వి. బ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపే సాంస్కృతిక సంబరం.. కళల సౌరభం

**ఉద్భవ్-2025'కు సర్వం సిద్ధం**
**3 రోజుల పండుగకు తరలివచ్చిన అడవి బిడ్డలు**
**ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి జాతీయ స్థాయి ఉత్సవాలు**

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** మరో అద్భుతమైన వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేదిక కాబోతోంది. గిరిజన విద్యార్థుల ఆటపాటలు, వారి సంస్కృతి సంప్రదాయాలు ఒకే వేదికపై కనువిందు చేయనున్నాయి. అడవిబిడ్డలలో దాగి ఉన్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పేందుకు 'ఉద్భవ్-2025' సిద్ధమైంది. గిరిజన సంస్కృతి, కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అమరావతి రాజధానిలోని కేఎల్ యూనివర్శిటీలో మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరమ్**

జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలు ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో జరగడం తొలిసారి. బుధవారం ఉదయం 10గం.లకు అట్టహాసంగా ప్రారంభమయ్యే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ హాజరవుతున్నారు. విద్యార్థుల పోటీల కోసం మొత్తం 12 వేదికలను సిద్ధం చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు సంబంధించి ఏకంగా 35 విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. నాటకాలు, గాత్ర సంగీతం, వాయిద్యం, జానపద సంగీతం, భక్తి, దేశభక్తి, నృత్యం, లలిత సంగీతం, క్విజ్, సాంప్రదాయ గిరిజన నృత్యం వంటి విభాగాల్లో ప్రతిభ చూపేందుకు చిన్నారులు ఉత్సాహం కనబరుస్తున్నారు.

**తరలివచ్చిన మినీ భారతం...**

గిరిజన ప్రాంతాల పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం. ఇది గిరిజన బిడ్డలకు దక్కిన అద్భుతమైన అవకాశం. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు దాదాపు 22 రాష్ట్రాల నుంచి 1800పైగా చిన్నారులు తరలివచ్చారు. డిసెంబర్ 3,4,5 తేదీలలో మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో 6 నుంచి 12వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు తమ ప్రతిభ చాటనున్నారు. మన రాష్ట్రంలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఎంపికైన 110 మంది ప్రతిభావంతులు కూడా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించేందుకు సమాయత్తమయ్యారు.

**తొలిరోజు కార్యక్రమాలివే...**

అంగరంగ వైభవంగా నిర్వహించనున్న 6వ జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలకు కేంద్ర మంత్రులు సహా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఛైర్ పర్సన్ లు, ఐఏఎస్ లు పాల్గొననున్నారు. తొలిరోజు కార్యక్రమం.. ముందు అతిథులను వేదికపై ఆహ్వానించిన అనంతరం ప్రారంభ గీతంతో మొదలవుతుంది. గిరిజన శాఖకు చెందిన కార్యదర్శి, కమిషనర్ ల ప్రారంభోపన్యాసాలు ఉంటాయి. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రసంగిస్తారు. అనంతరం కేంద్ర మంత్రి ఓరమ్ కీలకోపన్యాసం ఉంటుంది. అనంతరం వేదికపైకి వచ్చిన అతిథులకు చిరుసన్మానం, పురస్కార ప్రదానం ఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలతో తొలిరోజు ఉత్సవం ముగుస్తుంది.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం పై అవగాహన సదస్సు






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో ఐ.ఐ.సి మరియు ఎన్.ఎన్.యస్ యూనిట్ ల సహకారంతో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్స వం పై అవగాహన సదస్సు ని కళాశాలలో డా॥ ఏ.పి.జె.అబ్దుల్ కలాం ఆడిటోరి యం నందు నిర్వ హించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మిస్. గీతిక వెంకటేషన్ యుంగ్ గార్డియన్ అఫ్ ఎర్త్ యదుమాడి ఇంటిగ్రేటెడ్ రూరల్, అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ సూళ్ళురిపేట పాల్గొ ని మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాద్యత తీసుకోవాలన్నారు. కాలుష్యాన్ని నియత్రించాలంటే ప్రభుత్వం చేసే స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో పాటు రోజువారి దినచర్యల్లో జరిగే భూమి కాలుష్యం నీటి కాలుష్యం మరియు మితి మీరిన ప్లాస్టిక్ వాడకం నుండి ప్రజల ఆలోచనలను మార్చేందుకు మా సంస్థ పనిచేస్తుందని తెలిపారు. కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణాన్ని పెంపొందించ డంలో నా వంతు పాత్రను పోషిస్తానని కళాశాల ప్రిన్సిపల్ డా॥జి.నాగమల్లేశ్వర రావు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కనపర్రు గ్రామంలో జరుగుతు న్న వారం రోజుల స్పెషల్ క్యాంప్ లో మిస్. గీతిక వెంకటేషన్ యుంగ్ గార్డియన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. మోహన రెడ్డి చే జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల ఆవరణ ము నందు మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించామని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎన్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధర రావు తెలియజేశారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భం గా విద్యార్థు ల్లో అవగాహన పెంపొందించేందుకు వ్యాస రచన పోటీలను నిర్వహించాలి. ప్రతిభ కనపరి చిన విద్యార్థులకు ప్రశంసాపత్రం ఇచ్చి కార్యక్రమ ముఖ్య అతిదులచే దుస్సాలువాతో సత్కరించా మని సివిల్ విభాగాదిపతి షేక్. షరీఫ్ తెలియజే సారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ షేక్. మీరావలి, ప్రిన్సిపల్ డా॥ జి. నాగమల్లేశ్వర రావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ షేక్. కరీమ్ మొహిద్దీన్ మేజింగ్ డైరెక్టర్ డా॥ షేక్.మస్తాన్ షరీఫ్, ఐ.ఐ.సి కన్వీనర్ డా॥షేక్.ముజీర్, ఎన్.ఎన్.ఎస్ వాలంటీర్లు మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.



## ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలి

– కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా మైనింగ్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక సరఫరాపై ఐవిఆర్ఎస్ ద్వారా నిర్వహిస్తున్న పబ్లిక్ పర్సెప్షన్ లో సంతృప్తి స్థాయి మరింత మెరుగుపరిచేలా మైనింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి లింగాయపాలెం వరకు కృష్ణా నదిలో నావిగేషన్ ఛానల్ – 4లో ఇసుక తవ్వకాలకు ఎన్వోసీ జారీ చేసినందున నిర్దేశిత మార్గదర్శక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల సామర్థ్యం మేరకు అనుమతించిన టన్నుల వరకు మాత్రమే ఇసుకను సరఫరా చేసేలా వాహనాల యజమానులకు అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా మైనింగ్ జియాలజికల్ అధికారి చంద్రశేఖర్, జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఉపసంచాలకులు వందనం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ నజీమా బేగం, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, తెనాలి ఆర్డీవో శ్రీహరి, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## దాచేపల్లిలో సిపిఐ జనరల్ బాడీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాక



**మాచర్ల మేజర్ న్యూస్ :** ఈ నెల 4న దాచేపల్లి లోని నారాయణపురం సిపిఐ కళ్యాణ మండపంలో జరగనున్న జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో సిపిఐ ఆవిర్భవించి ఈ నెల 26 కు నూరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా చలో ఖమ్మం, సభ్యత్వాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, పల్నాడు జిల్లా ఇన్చార్జ్ అక్కినేని వనజ, జిల్లా సెక్రటరీ మారుతి వరప్రసాదరావు, జాయింట్ సెక్రటరీలు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు హాజరవుతారన్నారు. సమావేశానికి మాచర్ల, గురజాల నియోజకవర్గాల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు కార్మికులు అభిమానులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

## పద్మావతి సేవలు అమూల్యం

– డిపిఓ సాయికుమార్





**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆఫీస్ సబర్డినేట్ గా పద్మావతి అందించిన సేవలు అమూల్యం అని జిల్లా పంచాయతీ అధికారి బివి సాయికుమార్ కొనియాడారు. గుంటూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న నంది పద్మావతి మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు మండల పరిషత్ కార్యాలయంలో ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, బంధువులు మాట్లాడుతూ... పద్మావతి కి పని అంటే మహా పిచ్చి. ఆమె పని రాక్షసి. ఏదైనా పని ఉందంటే ఆమె అది పూర్తి అయ్యేవరకు విశ్రమించదు. పైగా ఆమెకు సేవ గుణం ఎక్కువ. ఎక్కడ పనిచేసిన ఆమె పనిచేసే కార్యాలయానికి నీటి శుద్ధి యంత్రం, కుర్చీలు, బల్లలు లాంటి వస్తువులు ఉదారంగా అందించడం ఆమె దాతృత్వానికి నిదర్శనం అని అభివర్ణించారు. ఆమె శేష జీవితం ప్రశాంతంగా సాగిపోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పద్మావతిని డిపిఓ తోపాటు... ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి నిధుల విడుదల చేయాలని కోరిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ అభి వృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ నిధులు తక్షణం విడుదల చేయాల ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు. మంగళవారం సచివాల యంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కె. కృష్ణ తేజ ని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కలిశారు. నరసరావుపేట ఏరియా హాస్పిటల్ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ చిన్నపరెడ్డి లతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని గ్రామ పంచాయతీలకు కేటాయించిన పంచా యతీరాజ్ నిధులు మరియు గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే క్లియర్ చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. నిధులు సకాలంలో అందితే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు తాగు నీరు రోడ్లు, డ్రైనేజీ వంటి ముఖ్యమైన పనులు వేగంగా పూర్తవుతాయని వివరిం చారు. కమిషనర్ కె.కృష్ణ తేజ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోపీలు పంపిణీ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల ప్రభుత్వ బాలు ర వసతి గృహ విద్యార్థు లకు గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యం లో చలి నుండి రక్షణ కోసం టోపీలను అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెట్టి బాలరాజు, బి.లలితానంద ప్రసాద్, ఎన్.వెంకటేశ్వరరావు, షేక్ సుభాని, కె నాగయ్య, జి శ్రీనివాస్, పసుపులేటి గణేష్, సిహెచ్.కొండయ్య, టి.శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సాధన కోసం ప్రచారం నిర్వహిస్తున్న

– సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** కార్పొరేట్ మతతత్వ మనువాద శక్తులను ప్రతికటించాలని, ప్రభు త్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ను వ్యతిరేకించాలని, రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు సాధి ద్దాం అంటూ పలు ప్రజా సమస్యల సాధన కోసం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు ప్రచారం నిర్వహించారు. డిసెంబర్ 6, 7 తేదీల్లో కడపలో జరుగు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభ జయప్రదం కోసం ప్రచారంలో భాగంగా కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. పెండింగ్లో ఉన్న పలు ప్రజా సమస్యల సాధన కోసం నిర్వహించే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ లోకం భాస్కరావు పిలుపునిచ్చారు.

## ప్రత్తిపాడులోని బి.వి.ఆర్. హైస్కూల్లో అగ్ని ప్రమాదం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలోని ప్రత్తిపాడులోని బి.వి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోగత కొన్నేళ్ళుగా నిరుపయోగంగా వున్న షెడ్డు బిల్డింగులోని అయిదు గదులలో. ఒక దానిలో విరిగిన కుర్చీలు, వాడని పాత ఫర్నిచర్ మంగళవారం మధ్యాహ్నం 2:45 నివిషములకు అగ్ని ప్రమాదం జరిగి కాలిపోయినవి. మంటలను గుర్తించిన పాఠశాల సిబ్బంది వెంటనే అగ్నిమాపక దళానికి సమాచారము ఇవ్వగా వారు వచ్చి మంటలను ఆర్పివేయటమైనది. ఈ ఘటనలో పాఠశాలలోని ఇతర గదులకుగాని ఆస్తులకు గాని ఎటువంటి నష్టం జరుగలేదు. అగ్ని ప్రమాదమునకు గల కారణం ఇంకా తెలియరాలేదని, విద్యార్థులందరూ సురక్షితంగా వున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు తెలియజేశారని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116